జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 01 సెప్టెంబర్ 2025 పేజీలు : 14

5 లో..



## స్థానిక సమస్యలపై 1, 2 తేదీలలో ధర్నాలు

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న
# వరద ప్రవాహం

కృష్ణమ్మ పాలధారల దిగువకు పరుగులు

సాగర్ అందాల అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకులు

ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 305,063,క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది




నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది, ఆదివారం సాయంత్రానికి,ప్రాజెక్టు,ఇన్ ఫ్లో 305,063క్యూసెక్కుల నీరు కొనసాగు తుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు,అదేవిధంగా ఔట్ ఫ్లో,246,997, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,

వార్త 2లో



## మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు బిజెపి ఆగ్రహం

### రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### బిజెపి పార్టీ నల్గొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ డిమాండ్

నల్గొండ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బీహార్ పర్యటనలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాత్రుమూర్తిని అసభ్య పదజాలంతో మాట్లాడినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు నల్గొండ మండలంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న బీజేపీ నల్గొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకన్న, దళిత మోర్చ మండల అధ్యక్షులు పోతేపాక శంకర్, మండల నాయకులు పోతేపాక వెంకన్న, బొప్పని అంబేద్కర్, అంతటి యశ్వంత్ గౌడ్ లను నల్లగొండ రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ మాతృమూర్తి గురించి అవహేళన గా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది యావత్ దేశ మహిళలను అగౌరపరిచినట్టేనని వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మానవత్వం మరచిన తల్లి.. నీటి తొట్టిలో బాలుడు



వార్త 7లో

## గజ్వేల్ మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వార్త 7లో

## భక్తి భావం పెంపొందించుకోవాలి

హాలియా,ఆగస్టు31(ప్రజా జ్యోతి) :

హాలియా పట్టణంలోని ఆరుషి గ్రేటెడ్ కమ్యూనిటీలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన పూజా కార్యక్రమంలో హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవి రెడ్డి.సతీష్ రెడ్డి,ఎస్ ఐ సాయి ప్రశాంత్ పెద్దవూర ఎస్ ఐ ప్రసాద్ లు సతీ సమేతంగా పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ భక్తి భావంతో పెంపొందించుకోవాలని వారు కోరారు .కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన వారందరికీ ఆరుషి గ్రేటెడ్ కమ్యూనిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.



# చెన్నూర్ ఎస్బిఐ బ్యాంకు లోని బంగారు ఆభరణాల దొంగతనం చేదించిన పోలీసులు .. నేరస్తుల అరెస్ట్

## రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,

**ఆగస్ట్,**

సంచలనం సృష్టించిన మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎస్బిఐ బ్యాంకు లోని బంగారు ఆభరణాల దొంగతనం కేసు ను పోలీసులు చేదించారు .నిందితులను అరెస్ట్ ప్రెస్ ఆదివారం రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., పాల్గొనే వివరాలను తెలిపారు .మొత్తం 44 నిందితులను అరెస్ఠ చేయాగా వారిలో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు ఉన్నారని , రికవరీ అయిన బంగారు నగలు 15.237 కిలోల బంగారు ఆభరణాలని , రికవరీ అయిన నగదు మొత్తం 1 లక్ష 61 వేల 730 గా తెలిపారు . వివరాల ప్రకారం 2025 ఆగస్టు 23వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో, రితేష్ కుమార్ గుప్తా, రీజినల్ మేనేజర్, ఎస్బిఐ చెన్నూర్ పీఎస్ చెన్నూర్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ.12.61 కోట్లు , నగదు రూ.1.10 కోట్లు దుర్వినియోగం చేయబడి, దొంగిలించబడ్డాయని తెలిపారు .ఈ ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ , ఏ. భాస్కర్, ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను ఏ. వెంకటేశ్వర్, ఏసీపీ జైపూర్‌కు అప్పగించారు. దర్యాప్తు అధికారి ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి, క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలింది. ప్రధాన నిందితుడు నరిగె రవీందర్ (క్యాషియర్)ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, ఆయన చెప్పిన ప్రకారం అక్టోబర్ 2024కు ముందే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో రూ.40 లక్షలు పోగొట్టుకున్నాడు. తన నష్టాన్ని పూడ్చుకోవడం కోసం మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కలిసి మోసానికి పాల్పడ్డాడు. బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ యొక్క తాళం మేనేజర్ , క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండేది. మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చాడు . దాన్ని ఉపయోగించుకుని, నరిగె రవీందర్, క్యాషియర్, మేనేజర్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం, నగదు దొంగిలించేందుకు పథకం రచించాడన్నారు .అక్టోబర్ 2024 నుంఛి తరచూ గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితులు %-% కొంగోండి బీరష్ (సేల్స్ మేనేజర్, ఎస్బిఎఫ్సి , మంచిర్యాల), కొడాటి రాజశేఖర్ (కస్టమర్ రిలేషన్ మేనేజర్, ఎస్బిఎఫ్సి మంచిర్యాల), బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్, ఎస్బిఎఫ్సి మంచిర్యాల్)కు అప్పగించేవాడు. వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి, డబ్బును తమ ఖాతాల్లో జమ చేసి, కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్‌కి బదిలీ చేసేవారని తెలిపారు ఇప్పటి వరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారని, అలాగే, క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్‌తో కుమ్మక్కై తన భార్య, మరిది , స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు (అంటే 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు చూపించారు) విత్‌డ్రా చేసుకున్నాడని, అంటే వాస్తవ నష్టం 21 కిలోల బంగారం విలువ అని, అలాగే క్యాషియర్ డబ్బు అ నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు .

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ప్రవాహం



## కృష్ణమ్మ పాలధారల దిగువకు పరుగులు

## సాగర్ అందాల అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకు

## ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 305,063,క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది

**నాగార్జునసాగర్ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది,ఆ దివారం సాయంత్రానికి,ప్రాజెక్టు,ఇన్ ఫ్లో 305,063క్యూసెక్కుల నీరు కొనసాగు తుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు,అదేవిధంగా ఔట్ ఫ్లో,246,997, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల వుతుంది,26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా, 256,746,లక్షల క్యూసెక్కులనీటిని విడుదల చేస్తున్నారు,ఇందులో,నాలుగు గేట్లు పది అడుగులు, ,22 గేట్లు5 అడుగులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 586.70 అడుగులకు చేరుకుంది,( పాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 303.9495,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 5,156,క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు, మెయిన్ పవర్ హౌస్ ద్వారా 32,642, క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.

సాగర్ లో పర్యాటకుల సందడి భారీగా నెలకొంది నాగార్జునసాగర్ లో భారీగా పర్యాటకుల సందడి నెలకొంది నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో అందులో ఆదివారం వీకెండ్ కావడంతో పర్యాటకులు భారీగా తరలివచ్చారు,రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకుల సందడి నెలకొంది,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలలో పర్యాటకుల తాకిరి భారీగా పెరిగింది,కృష్ణమ్మ జలధార అద్భుత జల దృశ్యాలు చూసి పరవశించిపోతున్న పర్యాటకులు,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రధాన వ్యూ పాయింట్ వద్ద వారి సెల్ ఫోన్లలో,ప్రాజెక్టు కృష్ణమ్మ అద్భుత దృశ్యాలను సెల్ఫీలు దిగుతూ,ఆ చిత్రాలను వారి మొబైల్ ఫోన్లో బంధించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లో పర్యాటకులు బుద్ధవనం ప్రాజెక్టు వ్యూ పాయింట్, శివాలయం మీదుగా జల విద్యుత్ కేంద్రం వరకు,మరియు,న్యూ బ్రిడ్జి,బోటింగ్ పాయింట్,ఎత్తిపోతల జలపాతం,అణుపు,ప్రాంతాలలో పర్యాటకులు భారీగా సందడి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ఉధృతి,సాయంత్రానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది,ఆదివారం సాయంత్రానికి ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,3,00,976,క్యూసెక్కుల నీరు వరద ప్రవాహం కొనసాగుతుంది.





# ఉత్తం పద్మావతి నగర్ లో అన్నదానం



కోదాడ టౌన్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):

కోదాడ ఉత్తం పద్మావతి నగర్ లో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం దాత మేదారపు అశోక్ రాధికల కుమారుడు ఆదిత్య సహకారంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్తం పద్మావతి నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవల్లి బాల్ రెడ్డి తో కలిసి, వినాయక విగ్రహ కమిటీతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేష్ ,మంగయ్య ,పాపారావు, శ్రీను, మోతిలాల్, వెంకటేశ్వరరావు , బాబు, శ్రీను, నాగేశ్వరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు కుమ్మరి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

## ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు



ఆలేరు, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):

ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో-కన్వీనర్ కొరుటూరు ఉపేందర్, జివికపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులు హాజరైనారు. ఈ సమావేశంలో గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా నిడిగొండ ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు నిడిగొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మద్రిపల్లి దేవేందర్, కోశాధికారి ఆవునూరి సాయినాథ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల కన్వీనర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి సంఘం మన సంప్రదాయాల నిలయంగా నిలవాలి. ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలి అని తెలిపారు. కొత్త కమిటీ గ్రామాభివృద్ధి, కుల ఐక్యత, యువత భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొరుటూరు సత్యనారాయణ, కందికొండ సాగర్, గంగదారి సత్తయ్య, గంగదారి మహేందర్, గంగదారి పరమేశ్వర్, సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గంగదారి పరమేష్, గంగదారి శ్రావణ్ కుమార్, కందికొండ మొగులయ్య, ఆవునూరి వెంకటయ్య, కొన్నే పురుషోత్తం, కొన్నే గోవిందం, నిడిగొండ వేణు, ఆవునూరి శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, నిడిగొండ చిరంజీవి, మద్రిపల్లి ప్రవీణ్, కందికొండ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



చిట్యాల ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి ప్రతినిధి)

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో రాయల్ కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు భార్గవి దంపతులు ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, కురుపాటి లింగయ్య, బోడ శ్రీను, పాకాల దినేష్, మద్రి రమేష్, రూపనీ ఎల్లయ్య, మెడబోయిన శ్రీను, బోయ లక్ష్మయ్య, కుమార్, మద్రి యాదయ్య, జనపాల కుమార్, పల్లపు రామకృష్ణ, పల్లపు వెంకటేష్, పల్లపు శివ, పల్లపు రాకేష్, పల్లపు సాయి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదానాలు



కోదాడ టౌన్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):

పట్టణంలోని షిరిడి సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. చెన్నా రామారావు,ఎం భాష, వి వెంకట్, చావా హరినాథ్, పార్థసారథి, మల్లెల లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, కట్ల లింగారావు, షేక్ నజీర్, జమ్ముల శ్రీనివాసరావు, నెల్లూరు వెంకటేశ్వరరావు, కనగల నారాయణరావు, చిట్టిబాబు, ఆలేటి రాంబాబు, గోదా అనిల్ కుమార్, ఎం నరసింహ, పాల్గొన్నారు.

### 14వ వార్డులో

14వ వార్డులో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం మధిర బ్రహ్మారెడ్డి ఇంటి పక్కన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పులిగండ్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదాడలో ఏ టి ఎస్ సెంటర్ ఏర్పాటుకు కృషి

### రవాణా రంగం దేశానికి వెన్నుముక

### చట్టపరంగా లారీ యజమానులకు అన్ని విధాలుగా సహకరిస్తాం

### పదోన్నతి పై వెళుతున్న ఆర్టీవో సురేష్ రెడ్డికి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కోదాడ టౌన్,ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):

కోదాడలో ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ (ఏ టి ఎస్) ఏర్పాటుకు కృషి చేస్తామని పలువురు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్టీవో గా పనిచేసే వరంగల్ కు డిటిసిగా పదోన్నతి పై వెళ్తున్న సురేష్ రెడ్డికి కోదాడ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కోదాడలో పనిచేయడం తమ పూర్వజన్మ సుకృతమని ఇక్కడి ప్రజలందరి ఆదరాభిమానాలు మరిచిపోలేనివి అన్నారు. రవాణారంగం దేశానికి వెన్నుముక లాంటిదని ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వ్యాపారంలో నష్టం వచ్చిన సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో లారీ యజమానులు సొసైటీకి సర్వీస్ చేస్తున్నారని అన్నారు. ఇబ్బందుల్లో ఉన్న లారీ యజమానులకు చట్ట పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో లారీ డ్రైవర్ల తప్పులేకున్నా శిక్ష పడుతుందని రానున్న రోజుల్లో ప్రమాదాల్లో ఎవరి తప్పు ఉంటే వారికే శిక్ష పడేవిధంగా కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీవో రవాణా శాఖ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ డి టి సి వాణి, కామారెడ్డి డి టి ఓ శ్రీనివాసరెడ్డి,ఆర్టీవో రవికుమార్, సూర్యాపేట డి టి వో జయప్రకాష్, రిటైర్డ్ ఎం వి ఐ సుభాష్, ఎంవిఐలు జిలాని,శ్రీనివాస్, కొండయ్య, కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, సెక్రటరీ యలమందల నరసయ్య, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆవుల రామారావు, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, కోదాడ మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, విలాసకవి నరసరాజు, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 31 వ వార్డు శ్రీనివాస్ నగర్ , 11వ వార్డు కొమరబండలో అన్నదానాలు

కోదాడ టౌన్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):

శ్రీనివాసనగర్ కమిటీ ఆధ్వర్యంలో 31 వ వార్డులో ఆదివారం అన్నదానం నిర్వహించారు. పైడిమర్రి సత్తిబాబు, ముత్తవరపు పాండురంగారావు ఎర్రని వెంకటరత్నం బాబు, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిపిరిశెట్టి సుశీల రాజు, సుధాకర్ అశోక్ చల్లా శ్రీనివాస్ బ్రహ్మం భాస్కర్ సూరి రవికుమార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో

కొమరబండలో గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. భారీగా ప్రజలు హాజరయ్యారు. మాజీ సర్పంచ్ సంపెట రవి గౌడ్, నరేష్ గౌడ్, కోటేశ్వరరావు, నరేష్, నవీన్, నాగేశ్వరరావు, సంపెట వీరస్వామి, సురేందర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# వివాహ విందు వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

భువనగిరి ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి)నిర్మల్ జిల్లా లో ప్రముఖ కార్ డెకర్స్ నిర్వాహకులు ఎండీ జుబెర్,వివాహ విందుకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుబెర్ రాహెల,ల దాంపత్య జీవితం అల్లాహ్ దయ వల్ల నిండు, నూరేళ్ళ ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో పిల్ల పాపలతో,జీవితం లో సుఖం గ ఉండాలని మనసారా దీవించారు.నేటి సమాజం లో ఒడి దుడుకులు జరుగుతున్న నేపథ్యంలో,వీరి దాంపత్య జీవితం అందరికి ఆదర్శంగా ఉండాలని అన్నారు.ఈ వివాహ వేడుకలో ఎండీ అస్లం,ఎండీ ఇర్ఫాన్,ఎండీ కామ్రాన్ హుస్సేన్,ఎండీ రెయ్యాన్, తఫజ్జుల్ పాల్గొన్నారు.



# మానవత్వం మరచిన తల్లి.. ముళ్ల పొదల్లో బాలుడు

**మునగాల ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):-**

మానవత్వం మరిచి అప్పుడే పుట్టిన శిశువులను ముళ్లపొదలో పడేసి వెళ్తున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో మగ శిశువును రోడ్డు పక్కనే ఉన్న ముళ్లపొదల్లో స్థానికులు గుర్తించారు. రాను రాను జనాల్లో మానవత్వం మంట కలిసి పోతుంది. పదినెలలు మోసి.. ప్రాణాలకు తెగించి పురుడుపోసిన తల్లి.. కన్న పేగు బంధాన్ని తెంచుకుంటోంది. ఆభం.. శుభం తెలియని అప్పుడే పుట్టిన శిశువులను ముళ్లపొదల్లో వదిలేసి వెళ్తున్నారు. మగ శిశువును ముండ్ల పొదల్లో వదిలేసి వెళ్లిన అమానుష ఘటన తిమ్మారెడ్డి గూడెంలో చోటుచేసుకుంది. కీతవారి గూడెం-మునగాల ప్రధాన రహదారి మధ్యలో ఉన్న తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో రోడ్డు పక్కన ముళ్లపదలో అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పడేసి వెళ్లారు. చిన్నారి అరుపులు విన్న అక్కడే ఆడుకుంటున్న కొందరి చిన్నారులు విని స్థానికులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు స్థానిక ఆర్ఎంపీతో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి దారుణానికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలంటు స్థానికులు పోలీసులను కోరారు. విషయం తెలుసుకున్న మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకునీ విచారణ జరిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాధ్యులను వీలైనంత త్వరగా పట్టుకుంటామని అన్నారు.




# కొండా అనసూర్యమ్మ మృతి బాధాకరం.. బత్తినేనిహనుమంతరావు



**కోదాడ టౌన్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన కామ్రేడ్ కొండా అనసూర్యమ్మ మృతి బాధాకరమని కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు కమ్యూనిస్టు పార్టీ కుటుంబానికి చెందిన కొండా అనసూర్యమ్మ శనివారం సాయంత్రం తన నివాస గృహములో మృతి చెందినది ఈ సందర్భంగా ఆదివారం మృతురాలి నివాస గృహానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు వెళ్లి పార్థివ దేహం పై కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జండా కప్పి పూలమాలలతో ఘన నివాళులర్పించారు అనంతరం బత్తినేని హనుమంతరావు మాట్లాడుతూ కొండ అనసూర్యమ్మ కుటుంబం తమ్మర కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని వారి పూర్వికులు కాలం నుండి కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ చివరి వరకు కమ్యూనిస్టు పార్టీ నమ్ముకొని జీవించారని గుర్తు చేశారు తమ్మర గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన కోడలు కొండా వెంకటరమణ వార్డ్ నెంబర్ గా కమ్యూనిస్టు పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారని ఆయన గుర్తు చేశారు తను జీవించినంత కాలం కమ్యూనిస్టు భావాలకు కట్టుబడి నాయకులతో కలుపుకొని కమ్యూనిస్టుగా జీవించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొల్లు ప్రసాదు ఏఐటీయూసీ ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాదు, నిడిగొండ రామకృష్ణ, నిడిగొండ కనకయ్య, కంబాల స్వామి, పసుపులేటి గోవిందరావు, కమతం పుల్లయ్య, మల్లారెడ్డిగూడెం బాబు కనగాల వెంకటరామయ్య , కనగాల రాధాకృష్ణ,నన్నేసాహెబ్, కమతం శ్రీను ,కమతం వెంకటయ్య, సుందరయ్య ,రాంబాబు, రాయపూడి కాటమరాజు , శ్రీను, కంబాల సైదులు కుటుంబ సభ్యులు కొండా వెంకటేశ్వర్లు కొండా జలయా కొండా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది



**కోదాడ టౌన్, ఆగస్టు 31 ( ప్రజా జ్యోతి):**

కోదాడ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని గోపిరెడ్డి నగర్ వినాయక ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు పట్టణంలోని స్థానిక గోపిరెడ్డి నగర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వినాయక కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నల్లజాల జగన్నాథం, మాజీ వార్డ్ కౌన్సిలర్ కోలా లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి, పాల్గొని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం పుణ్య కార్యమని ఇలాంటి అన్నదాన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నదాన వితరణ స్వీకరించి భగవంతుని ప్రేమకు, కృపకు ప్రార్ధులు కావాలని తెలిపారు అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందినీయమని వారికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు సాలువలతో పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు రావెళ్ళ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి, పెదిరెడ్డి రవీందర్ రెడ్డి, అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి ,గడ్డం వెంకటరెడ్డి, గాయం బ్రహ్మానందరెడ్డి ,పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రసాని వెంకటరెడ్డి పరిపూర్ణచారి, ,మహిళా భక్తులు, భక్తులు, పెద్ద ఎత్తన పాల్గొన్నారు.

# ఓట్ చోర్ గద్దిచోడ్ నినాదంతో నిరసనకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకురాళ్ల ముందస్తు అరెస్ట్

**ఆలేరు పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ మహిళా నాయకురాలు**

ఆలేరు, ఆగస్టు 31(ప్రజా జ్యోతి): మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పోరాటానికి సంఘీభావంగా తెలంగాణలో అన్ని చోట్ల ధర్నాలు తలపెట్టాలని ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న వోటు చోర్ గద్దిచోడ్ నిరసన కార్యక్రమంనకు వెళ్తున్న యాదాద్రి-భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, ఆమె అనుచరులను ఆదివారం ఆలేరు పోలీసులు అడ్డుకొని వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 65 లక్షల ఓట్లు చోరీ చేసి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. నీలం పద్మ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించడం బీజేపీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యంపై దాడి. జిల్లా అధ్యక్షురాలిగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. బీహార్‌లోని దర్భంగా ప్రాంతంలో రాహుల్ గాంధీ యాత్ర సందర్భంగా, కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు ఆయన తల్లి దివంగత హీరాబెన్ మోదీపై వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలను కూడా నీలం పద్మ ఖండించారు. అవి అవాస్తవాలని, ఆ సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తేజస్వి యాదవ్ వేదికపై లేరని స్పష్టంచేశారు. బీజేపీ కావాలని రాహుల్ గాంధీని ఇరుకులో పెట్టే ప్రయత్నం చేస్తోంది అని ఆమె విమర్శించారు. ఓటు వివాదం నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు బీజేపీ వ్యక్తిగత దాడులు చేస్తోంది. కానీ మన పోరాటం రాజ్యాంగ రక్షణ, ఓటర్ల హక్కుల కోసం. 'బీజేపీ చౌకీదార్ చోరు హై' అనే నినాదమే ప్రజల ఆగ్రహానికి నిదర్శనం అన్నారు. బీహార్ ఎన్నికల్లో ఉద్రిక్తతలను రెచ్చగొడుతోందని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నీచమైన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోంది అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ, మండల అధ్యక్షురాలు గాదపాక దీప, పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, జిల్లా కార్యదర్శులు పరంజ్యోతి, దూడల అనిత, పి.జ్యోతి, భానుమతి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు చేయూత డా,రాయికల శ్రీనివాస్

భువనగిరి రూరల్ ఆగస్ట్ 31 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం,తాజ్పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవల ప్రమాదవ శాత్తు వాగులో పడి మృతి చెందిన యస్.కె. జహంగీర్, కుటుంబ సభ్యులకు,20వేలు అలాగే తాజ్ పూర్ గ్రామానికి చెందిన,దేవునూరి బాలయ్య ఇటీవల,రోడ్డు ప్రమాదంలో గాయ పడగా వారిని పరామర్శించి వారికి, భువనగిరి,మాజీ శాసనస భ్యులు పైళ్ళ శేఖర్ డ్డి పంపించిన రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ ఎస్ పార్టీ తాజ్పూర్ గ్రామశాఖ అధ్యక్షులు డా? ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్, సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్,ఓరుగంటి వేణు గౌడ్ మరియు గ్రామ వార్డు మాజీ సభ్యులు, పలువురు బీఆరాయస్ పార్టీ నాయకులు, ముస్లీం మైనారిటీ నాయకులు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# ఆలేరు లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**ఆలేరు, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**

ఆలేరు పట్టణ కేంద్రంలో లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ వ్యాపారి, అన్నదాత, ధాన్యం వ్యాపారి పల్లెర్ల కళ్యాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేష్ గుప్తాను లారీ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. వలి, ఉపాధ్యక్షులు అలేటి అజయ్, గౌరవ అధ్యక్షులు పత్తి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, క్యాషియర్ ఎం.డి. హర్షద్, సెక్రటరీ సయ్యద్ ఆసిఫ్, లారీ అసోసియేషన్ కమిటీ సభ్యులు రాములు, గోపగాని రాఘవేందర్, పడుకో పార్టీ ఉదయ్ కుమార్, కోకల రాములు, కేసగాళ్ల స్వామి, ఆకుల బాల నరసింహ, సుధా గాని ఎల్లేష్ గౌడ్, వట్నాల నరేందర్, ఎం.డి. జమాల్బబొడ, రమేష్, స్లీపర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడు మృతి

**-సంతాపం తెలిపిన కార్యదర్శి, తోటి కార్మికులు**



**మునగాల ఆగస్టు 31 ప్రజాజ్యోతి):-**

మునగాల మండలం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్నేపాక వెంకటరత్నం కొద్ది కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఖమ్మం ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన కుటుంబానికి మునగాల గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ మరియు తోటి కార్మికులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శ్రీ శివ సాయి మాల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):ఆలేరు పట్టణంలోని 1వ వార్డు శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ప్రాంగణంలో ఆదివారం శ్రీ శివ సాయి మాల సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి. సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలలో అధ్యక్షుడుగా మద్దెల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా దొనకొండ కృష్ణ, గౌరవ అధ్యక్షుడు గా మేకల ఉప్పలయ్య, దొనకొండ స్వామి, బొడ్డు బాలమణి, బండారి ఎల్లుబాయి, ఉపాధ్యక్షుడుగా మల్యాల సురేష్, కోశాధికారి బోగం రమేష్, ఉప కోశాధికారి బల్లిక రాజు, కార్యవర్గ సభ్యులుగా కొప్పు ఉమేష్, మద్దెల రమేష్, బొడ్డు రమేష్, బొడ్డు శ్రీనివాస్, బొడ్డు ఆంజనేయులు, గొర్ల తరుణ్, నీలం మధు, మేకల శ్రీనివాస్, దొనకొండ సాయికిరణ్, శికిలం మల్లేష్, తుమ్మ చందు, మేకల శ్రీనివాస్, పరుష సాగర్ లు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఆధ్వర్యంలో మాజీ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఉప్పలయ్య, మాజీ అధ్యక్షుడు ఉమేష్ లను ఘనంగా సన్మానించారు.



# ముద్దెపాక నరేష్ కుటుంబానికి కాంగ్రెస్ నేతల ఆర్థిక సహాయం

**నరేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు**



**ఆలేరు, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారి ఆదేశాల మేరకు, బయ్యా జ్ఞానేందర్ సహకారంతో ఇటీవల సాయిగూడెం గ్రామానికి చెందిన ముద్దెపాక నరేష్ మరణించగా నరేష్ కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైల సాయిమల్లయ్య, ముద్దెపాక నర్సయ్య, ఉదరి ఆంజనేయులు, చింతకింది శ్రీను, మైల శ్రీశైలం, భీమగాని ప్రభు, నల్లమాసా కృష్ణ, భీమగాని వెంకటేష్, దంతురి వెంకటేష్, గడిపె యాదగిరి, గ్యార సంపత్, వారిమడ్ల లక్ష్మిన్, ఎం.డి. మాకబ్, గోవిందు, మల్లేష్, గంగాధరి పరమేష్, కుండె కుమార్, గ్యార సురేష్, ఆలేటి రమేష్, ఆలేటి సాగర్, బొడ్డు శివ, భీమగాని సాయిరాం, సంగి అనిల్, ముద్దెపాక వరప్రసాద్ తదితర కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై 1, 2 తేదీలలో ధర్నాలు

**10వ, తేది నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి**



**మిర్యాలగూడ, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):**

స్థానిక సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1, 2 వ తేదీలో ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ప్రధానంగా సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో అనేక గ్రామాలలో పట్టణాలలో అధ్యయన యాత్రలు నిర్వహించామనియాత్రలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు ధర్నాలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలలో జరిగేధర్నాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరా రు. పీడిత ప్రజల కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి బిజెపి రాజకీయ ప్రయోజనాలు పొందేందుకుప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాడు జరిగిన పోరాటం వాస్తవాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనాడు పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులను కుటుంబ సభ్యులను సానుభూతిపరులను గుర్తించి వారిని సన్మానించనున్నట్లు చెప్పారు. ఆ పోరాట చరిత్రను ప్రజలకు వివరించిచైతన్యపరిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఅవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను ప్రజలకు వివరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మండల కార్యదర్శులు రవి నాయక్, వినోద్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రెవిడాల పరశురాములు, అయూబ్, నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, కరిమున్నిసా, దయానంద్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, రమణ రెడ్డి, లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మునుగోడు, ఆగస్టు, 31, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు హెూమం పూజా కార్యక్రమం ముగించుకొని అనంతరం అన్నదాన కార్యక్రమానికి ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు అన్నదానఈకార్యక్రమం నీ కి సహకరించిన దాతలు శిరీష కృష్ణమూర్తి, నాగమణి కృష్ణయ్య, స్వప్న కిషోర్, అనిత భాస్కర్, దాతలకు శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి జంపల్ల ముత్తయ్య, జంపల్ల మారయ్య, కీర్తిశేషులు వెంకటేశ్వర్లు సంగీత, జంపల్ల శీను మరియు కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు



# ఉద్యోగ విరమణతర్వాత జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలి..!





## -మాజీ ఎంపి బడుగుల లింగయ్య

**మిర్యాలగూడ, ఆగస్టు 31,( ప్రజాజ్యోతి ):**

ఉద్యోగ విరమణ తర్వాత మిగిలిన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం లోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ నందు బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యాయుడు సర్నాల వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపి బడుగు లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్ కుమార్ , రాష్ట్ర గొర్రెలు మేకల పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు లు మాట్లాడుతూ సర్నాల వెంకన్న 29 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండిఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది వారి ఉన్నతి కోసం కృషిచేశారని, ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి పీడిత ప్రజల పక్షాన పోరాడుతూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, గంగుల బిక్షం,పి ఆర్ టి యు త్రిపురారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిపాటి సత్యనారాయణ, కొందమగుండ్ల రామ నరసయ్య, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, నల్గొండ జిల్లా యాదవ సంఘం సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, %్రా=ఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మండల విద్యాధికారులు రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, బాలాజీ, బాలు, వెంకన్న, వరలక్ష్మి, యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొబ్బల గోపాలకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ యాదవ్, బిసి జె ఎ సి నాయకుడు మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్, తదితరులు పాల్గొన్నారు

# బస్టాండుకు మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలి

**వలిగొండ ఆగస్టు31(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: మండలకేంద్రంలోని శిథిలమైన ఆర్టీసీ బస్ స్టా%శీ%డ్ కు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఉపయోగంలోకి తేవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. ఆదివారం ఆయన డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ను సందర్శించి మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి రోడ్డుపైనే ఆపుతున్న బస్సుల వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, శిథిలావస్థకు చేరి ఉపయోగంలో లేకుండా లేకుండా తయారైన బస్సుస్టా%శీ%డ్ కు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేపట్టి బస్సులను బస్ స్టాండ్లకు మళ్లించి ప్రయాణికుల, ట్రాఫిక్ సమస్యలు తీర్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కవిడే సురేష్, ద్యానబోయిన యాదగిరి,అనగంటి గణేష్,తుర్కపల్లి సాయి,మైసోళ్ల నరేందర్,శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలు

నార్కట్ పల్లి,ఆగస్టు 31( ప్రజా జ్యోతి):- స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి ఆదివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనను ఎస్ఐ క్రాంతి కుమార్ నల్లగొండ డీఎస్పీ కే.శివరాంరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాల సమయంలో పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. భక్తులు అందరూ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, భద్రతతో జరుపుకోవాలన,ఎటువంటి డిజేలకు అనుమతిలేదని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్,గిరి , రమేష్ తదితరులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థలలో ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం స్వాగతిస్తున్న

**మునగాల ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):-**

స్థానిక సంస్థలలో ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్లు బిల్లు ఆమోదించడం స్వాగతిస్తున్నామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లో అధిక శాతం ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామనడం హర్షణీయమని దీనికోసం బీసీ ఉద్యమ నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హైకోర్టులో ఫిల్ దాఖలు చేశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీవో దారి చేసి పంచాయతీ మునిసిపల్ చట్టాలను సవరణ చేసి బీసీలకు సంపూర్ణంగా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

## -కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్. ముత్తినేని కోటేశ్వరరావు

**అనంతగిరి ఆగస్టు 31 ప్రజాజ్యోతి :**



అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ అమోదం తెలపడం పై మండల కాంగ్రెస్ బీసీ నాయకులు,స్వర్ణ నంది అవార్డు గ్రహీత డా.ముత్తినేని కోటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు.పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దేశ రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమైందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీల్లో పండగ వాతావరణం నెలకొన్నదని ఆయన తెలిపారు.బీసీల పక్షాన నిలబడి అనునిత్యం బి సి ల అభివృద్ధికి కృషి చేసే రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు బీసీలందరూ రుణపడి ఉంటారని అన్నారు.

# ప్రజలు భక్తి భావం కలిగి ఉండాలి

**గుండాల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని వివిధ గ్రామాలతోపాటు గుండాల మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ ముందు టెంపుల్ సిటీ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆదివారం సందర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్రహాలను ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొని తొమ్మిది రోజులు పూజ నిర్వహించిన అనంతరం గ్రామ సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం చేసుకోవడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రభుత్వం కూడా అన్ని రకాల ఏర్పాటు చేస్తుందని తెలిపారు ఈ వినాయక చవితి సందర్భంగా గ్రామాలకు గ్రామాలే ఒక యూనిట్ గా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసుకొని చాలా ఉత్సాహంగా తొమ్మిది రోజులు భక్తి భావం భజన కోలాటం బృందాలతో గ్రామీణ కళలను ప్రదర్శించడం చాలా సంతోషకరంగా ఉంది అన్నారు దీంతోపాటు ప్రతి గ్రామంలో విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం చేసి ఎంతోమంది తమ భక్తిని



చాటుకుంటున్నారని ఇందులో భాగంగానే ఈరోజు నేను మండలంలోని వినాయకుని విగ్రహాలను సందర్శించుకొని మండల కేంద్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువా గప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆవుల చంద్రయ్య సూదగాని బాలకృష్ణ శ్రీను భిక్షం జీవనమైన ఐలయ్య సాయి తేజ యాదగిరి కనకయ్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం మరచిన తల్లి.. నీటి తొట్టిలో బాలుడు

మునగాల ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):-




మానవత్వం మరిచి అప్పుడే పుట్టిన శిశువులను ముళ్లపొదలలో, నీటి తొట్టి ఇలలో పడేసి వెళుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో మగ శిశువును రోడ్డు పక్కనే ఉన్న పాడుబడ్డ నీటి తొట్టిలో స్థానికులు గుర్తించారు.
రాను రాను జనాల్లో మానవత్వం మంట కలిసి పోతుంది. పదినెలలు మోసి.. ప్రాణాలకు తెగించి పురుడుపోసిన తల్లి.. కన్న పేగు బంధాన్ని తెంచుకుంటోంది. ఆభం.. శుభం తెలియని అప్పుడే పుట్టిన శిశువులను ముళ్లపొదల్లో, పాటుపడ్డ నీటి తొట్టిలలో వదిలేసి వెళ్తున్నారు. మగ శిశువును ముండ్ల పొదల్లో వదిలేసి వెళ్లిన అమానుష ఘటన తిమ్మారెడ్డి గూడెంలో చోటుచేసుకుంది. కీతవారి గూడెం-మునగాల ప్రధాన రహదారి మధ్యలో ఉన్న తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న పాడుబడ్డ నీటి తొట్టిలో అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పడేసి వెళ్లారు. చిన్నారి అరుపులు విన్న అక్కడే ఆడుకుంటున్న కొందరి చిన్నారులు విని స్థానికులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు స్థానిక ఆర్ఎంపీతో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి దారుణానికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలంటు స్థానికులు పోలీసులను కోరారు. విషయం తెలుసుకున్న మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకునీ విచారణ జరిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాధ్యులను వీలైనంత త్వరగా పట్టుకుంటామని అన్నారు.

# గజ్వేల్ మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





రాజాపేట, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)

రాజాపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం గజ్వేల్ మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జనరల్, కంటి పరీక్షలతో పాటు బి.పి, షుగర్, ఫిజీషియన్ కన్సల్టేషన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి ప్రజలకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి అద్దాలను అందించారు. ఈ సందర్భంగా ఆప్తమాలిస్ట్ గైనకాలజిస్ట్ అశ్విన్ కుమార్ స్రవంతి లో వైద్య సేవలు అందించగా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 200 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకోగా, కార్యక్రమం చేపట్టిన సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రేగు సిద్ధులు, పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, ఎర్రగోకుల జస్వంత్, నమిల శ్రీహరి తదితరులు ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు.

## ఎన్ఎస్పి నూతన ఈ ఈ గా ఎం. గోపీనాథ్

మిర్యాలగూడ,ఆగస్టు 31, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడనీటిపారుదల శాఖ (ఎన్ఎస్పి)డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎం. గోపినాథ్ ఆదివారం డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ -4డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఆయనకు రాష్ట్ర నీటిపారుదల శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 89 మంది ఇంజనీర్లకు పదోన్నత్తులు కల్పిస్తూ ఈ నెల 30న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా మిర్యాలగూడ సబ్ డివిజన్ -4 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉన్న గోపినాథ్ పదోన్నతి పొందారు. గోపినాథ్ 15 ఏళ్ల క్రితం మిర్యాలగూడ ఒ అండ్ ఎం సబ్ డివిజన్, అనంతరం కోదాడ సబ్ డివిజన్, మంచిర్యాల, నిజామాబాదు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని మళ్లీ మిర్యాలగూడకు వచ్చారు. తాజాగా ఇక్కడనే ఇఇగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జుసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు, చెరువుల కింద ఆయకట్టుకు సక్రమంగా నీరందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు చేపట్టిన గోపినాథ్ ను డిఇఇ ఎం.శ్రీనివాస్ నాయక్, ఎఇ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ మధుసూదనచారి, సూపరింటెండెంట్ ఎండి. హనీఫ్, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఎండి.హబీబ్, వర్క్ ఇన్స్పెక్టర్లు రవి, టీ.రాములు, ఐఎస్టీయుసి జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పరిక వెంకటేశ్వర్లు, నజీర్ ఖాన్, నర్సయ్యలు స్వాగతం పలికి సత్కరించారు.



# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అబ్బరబోయిన శివ



చండూరు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)

చండూరు మండలం కస్తాల గ్రామ పంచాయతీకి చెందిన అబ్బర బోయిన జ్ఞానిత జన్మదిన సందర్భంగా తమ్ముడు అబ్బరబోయిన శివ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అబ్బరబోయిన రవి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అధికార పార్టీ నాయకుడి అండ తో మా భూమి ఖబ్జా చేస్తుర్రను .. బాధితుల ఆవేదన

మిర్యాలగూడ, ఆగస్టు 31,( ప్రజాజ్యోతి ): అధికార పార్టీ నాయకుడి అండతో విలువైన మా పట్టా భూములను కబ్జా చేస్తున్నారంటూ పట్టణానికి చెందిన హాజీ మొబిన్, రహీం, జబ్బార్, సత్తార్, రఫీబాయ్, ఖలీమ్, మతిన్ తదితరులు



ఆరోపించారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన లేఖల సమావేశంలో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. సర్వే నంబర్ 741లో 1978లో తమ తండ్రి అయిన మజీద్, బాబాయ్ హుస్సేన్ లు భూమి పట్టాదారైనా పాలేటి నాగభూషణమ్మ వద్ద కొనుగోలు చేశామని అనంతరం 1995లో కొంత భూమిని ప్లాట్లుగా చేసే విక్రయించామని, మరో 26 గుంటల భూమి తమ ఆధీనంలో ఉంచుకున్నామన్నారు. అనంతరం ఉపాధి పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన కొంతమంది పట్టణానికి చెందిన అధికార పార్టీ నాయకుడి అండదండలతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం మార్కెట్లో భూమి విలువ బాగా పేరగటంతో కొందరు అధికారులను మచ్చిక చేసుకొని అట్టి భూమిలో హద్దురాళ్ళు పాతి ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నించారని తమ అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో కిరాయి మనుషులతో తమపైన దాడికి పాల్పడుతూ, తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మతిన్ మజ్జు తదితరులు ఉన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు

అనంతగిరి ఆగష్టు 31 ప్రజాజ్యోతి:

స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు.తమతో చదివిన చిన్ననాటి స్నేహితురాలు భర్త ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు.ఎలాగైనా స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని స్నేహితురాలి పిల్లల పేరు మీద పిక్స్ డిపాజిట్ చేసి చెక్కును స్నేహితురాలు సునీతకు అందజేశారు.వివరాల్లోకి వెళ్తే మండలంలోని మొగలాయికోట గ్రామానికి చెందిన పొరళ్ళ సునీత బాల్యమిత్రులంతా కలిసి కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.41500వేలును సేకరించారు.భవిష్యత్ లో కుటుంబానికి అడ్డంగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆనగదును ఆదివారం స్నేహితురాలికి అందజేశారు .ఇందులో బాల్య



మిత్రుల బృందం కె శ్రీకాంత్,మమత,లలిత,శివ, భవాని,ంామారావు,బి గోపి,కె గోపి,అమీర్ పాషా,అమీర్ సాహెబ్,అనిల్, రామకృష్ణారెడ్డి ,హరికృష్ణ,ఎం గోపి,గోవర్ధన్ చారి,దుర్గాప్రసాద్, ఉపేందర్,ఉష,సఫియా,జమాల్బి,శ్రీను,భార్గవ్,వినోద్,బి గోపి,షమీన,రమ్య పాల్గొన్నారు.

